విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల ఆదివారం 2 ఫిబ్రవరి 2025 పేజీలు : 5 వేల : 2.00

## దేశ ప్రజల ఖాతాల్లోని సేవింగ్స్‌ను పెంచే విధంగా బడ్జెట్ ఉంది ప్రధాని మోదీ




చట్ట సభల్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రధాని మోదీ స్పందించారు. ఇది ప్రజల బడ్జెట్ అని, దేశంలో పెట్టుబడులకు బూస్ట్?లా పనిచేస్తుందని ప్రధాని కొనియాడారు.ఆత్మ నిర్భర్ భారత్' దిశగా కేంద్ర బడ్జెట్ ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.భారతదేశ కలలను బడ్జెట్ సాకారం చేస్తుందని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. ఈ బడ్జెట్ లో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామని, తయారీ రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చామని మోదీ చెప్పారు. ఇది నూటికి నూరు శాతం అభివృద్ధి బడ్జెట్ అని ఆయన అభిప్రాయపడ్డారు. పొదుపు, పెట్టుబడులకు ఈ బడ్జెట్ ఊతమిస్తుందని ఆయన చెప్పారు.బడ్జెట్ అనగానే ప్రభుత్వ ఖజానాను నింపుకునే మార్గాలను అన్వేషించే విధంగా ఉంటుందని.. కానీ ఈ బడ్జెట్ అందుకు పూర్తి భిన్నమైందని మోదీ చెప్పుకొచ్చారు. దేశ పౌరుల ఖాతాల్లోని సేవింగ్స్‌ను పెంచే విధంగా బడ్జెట్ ఉందని, దేశాభివృద్ధిలో దేశ పౌరులను భాగస్వామ్యులను చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని ప్రధాని మోదీ తెలిపారు.న్యూక్లియర్ ఎనర్జీ రంగంలో ప్రైవేట్ సెక్టార్‌ను ప్రోత్సహించేలా బడ్జెట్ ఉండటం చారిత్రక పరిణామమని చెప్పారు. దేశంలో టూరిజం రంగాన్ని ప్రోత్సహించేలా బడ్జెట్ నిర్ణయాలు ఉన్నాయని, ఉపాధిని పెంపొందించడంలో టూరిజం రంగం కీలక పాత్ర పోషించేందుకు ఈ పరిణామం ఎంతగానో కలిసొస్తుందని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు.

## వసంత పంచమికి బాసరలో ఇబ్బందులు రావొద్దు: నిర్మల్ కలెక్టర్ ఆదేశాలు




వసంత పంచమికి బాసరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని సౌలతులు కల్పించాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం ఆమె బాసరలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా గోదావరి పుష్కర ఘాట్ కు వెళ్లి ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని సూచించారు. వీఐపీ గెస్ట్ హౌస్ లో వేడుకల నిర్వహణపై అధికారులతో సమావేశమై కలెక్టర్ మాట్లాడారు. శనివారం నుంచి సోమవారం వరకు మూడు రోజులు నిర్వహించే వసంత పంచమి వేడుకల పర్యవేక్షణకు భైంసా ఆర్డీఓను స్పెషల్ ఆఫీసర్ గా నియమించినట్లు చెప్పారు. వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దర్శనానికి అనుమతించాలని, శిశువులకు పాలిచ్చేందుకు వీలుగా బేబీ ఫీడింగ్ గదులను ఏర్పరచాలని పేర్కొన్నారు.గోదావరి పుష్కర ఘాట్, ఆలయ పరిసరాలను సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంచాలన్నారు. 108, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచి ఘటనలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి డాక్టర్లను, సిబ్బందిని, మెడిసిన్ అందుబాటులో ఉంచాలన్నారు. కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ లను, రైల్వే స్టేషన్, బస్టాండ్ ల నుంచి భక్తులు ఆలయానికి ఈజీగా చేరుకునేందుకు రూట్ మ్యాప్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు కొనసాగించాలన్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, దేవాదాయ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు ఈ సమావేశంలో ఆర్డీవో కోమల్ రెడ్డి, బాసర ఆలయ ఈవో సుధాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బీ ఈఈ అశోక్ కుమార్, మిషన్ భగీరథ ఈఈ సందీప్, తహసీల్దార్ పవన్ చంద్ర, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, దేవాదాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పొనగంటి శ్రీలత సంపత్ కు కాలని వసూలు ఘన సన్మానం



**జమ్మికుంట, ఫిబ్రవరి 01( మన వార్త ప్రతినిధి ):**వర్డులోని ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు సకాలంలో పరిష్కరించి వార్డు అభివృద్ధికి తోడ్పడిన జమ్మికుంట మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ పొనగంటి శ్రీలత సంపత్ ను వార్డు ప్రజలు,సన్నిహితులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలని వసూలు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు కౌన్సిలర్ గా సేవలందించి ప్రజల మన్ననలు పొందారాని వార్డు అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నాడని కొనియాడారు. వార్డులో ప్రతి గల్లీలో సిసి రోడ్లు,డ్రైనేజీలు, నిర్మించి, త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటింటికి నల్ల కలెక్షన్ ఇచ్చి నీటి సౌకర్యం కల్పించారని తెలిపారు. కాలని వసూలు జబ్బుపడితే చికిత్సకోసం దూరంగా వెళ్లకుండా కాలని ప్రజల చెంతనే పల్లె దవాఖాన ఏర్పాటుకు కృషి చేశారని చెప్పారు.ఐదు సంవత్సరాలుగా వార్డు ప్రజలకు ఎంతో సేవ చేశారాని చెప్పారు. ప్రజా సేవలోనే వుండాలని కోరారు.ఈ కార్యక్రమం లో పనికారి రమేష్,వార్డులోని యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## నరేందర్‌రెడ్డికి పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ టికెట్



తెలంగాణతోపాటు, ఏపీలో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాలు మార్చి 31న ఖాళీ కానున్నాయి. దీంతో ఎన్నికల సంఘం రెండు రోజుల క్రితం ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది.తెలంగాణలో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంతోపాటు రెండు టీచర్ ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఈ స్థానాలకు బీజేపీ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించింది. తెలంగాణలో అధికాంలో ఉన్న కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మాత్రం అభ్యర్థుల ప్రకటనలో జాప్యం చేస్తున్నాయి. తాజాగా పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్‌రెడ్డిని అధిష్టానం నిర్ణయించింది. ఈమేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ.వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం ఈ స్థానం ఎమ్మెల్సీగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి ఉన్నారు.తప్పుకున్న జీవన్‌రెడ్డి..మొన్నటి వరకు మరోమారు ఎమ్మెల్సీగా పోటీ చేయాలని జీవన్‌రెడ్డి భావించారు. టీపీసీసీ నుంచి జీవన్‌రెడ్డి పేరునే అధిష్టానానికి పంపించారు. కానీ, ఇటీవలి పరిణామాల నేపథ్యంలో ఆయన పోటీ నుంచి తప్పుకున్నారు. ఈమేరకు ఏఐసీసీకి సమాచారం ఇచ్చారు. దీంతో నరేందర్‌రెడ్డికి లైన్ క్లియర్ అయింది. ఈ విషయాన్ని మంత్రి డి.శ్రీధర్‌బాబు వెల్లడించారు. మరుసటి రోజే నరేందర్‌రెడ్డిని అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది.ఎమ్మెల్యేల అభిప్రాయం మేరకే.ఇక నరేందర్‌రెడ్డి ఎంపిక వెనుక అధిష్టానం పెద్ద కసరత్తే చేసింది. ముందుగా నరేందర్‌రెడ్డితోపాటు ప్రసన్న హరికృష్ణ పేర్లను పరిశీలించింది. తర్వాత క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించింది. ఈ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే 42 అసెంబ్లీ స్థానాల్లో పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు, ఎంపీల అభిప్రాయాలను సేకరించింది. తర్వాతే నరేందర్‌రెడ్డి అభ్యర్థిత్వం ఖరారు చేసింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 3.47 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. అందులో సగానికిపైగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచే ఉన్నారు. ఈ కారణంగా కూడా కాంగ్రెస్ పార్టీ నరేందర్‌రెడ్డివైపు మొగ్గుచూపినట్లు సమాచారం.బీఆర్ఎస్ అభ్యర్థిగా రవీందర్‌సింగ్..!ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికకు కసరత్తు చేస్తోంది. సీనియర్ నేతలెవరూ పార్టీ తరఫున పోటీకి ఆసక్తి చూపడం లేదు. మాజీ మేయర్ రవీందర్‌సింగ్ ఒక్కరే పోటీకి సముందుకు వస్తున్నారు. దీంతో ఆయననే బరిలోనిలిపే ఆలోచనలో బీఆర్ఎస్ అధిష్టానం ఉంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# బంటి హత్య దారుణం...

## డిజిటల్ యుగంలోనూ కులాహంకారాన్ని ప్రదర్శిస్తున్నారు




**-ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి..**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మామిళ్ల గడ్డకు చెందిన కులదురహంకార హత్యకు గురైన వడ్లకొండ కృష్ణ కుటుంబాన్ని పరామర్శించారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంటి ( కృష్ణ ) కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని, భార్గవిని మూడేండ్లు ప్రేమించి పెండ్లి చేసుకున్న కృష్ణను యువతి అన్నలు, వారి స్నేహితులు కలిసి దారుణంగా హత్య చేయడం చూస్తుంటే మనం ఇంకా ఏ కాలంలో ఉన్నామని అనిపిస్తుందని అన్నారు.డిజిటల్ యుగంలోనూ కులాహంకారాన్ని ప్రదర్శిస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు వివేక్ వెంకటస్వామి. ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం నిందితులను కఠినంగా శిక్షించాలని.. తక్షణమే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర దర్యాప్తు జరిపించాలని అన్నారు.హత్య పూర్వాపరాలను పరిశీలించి నిందితులకు కఠిన శిక్షలు పడే విధంగా పోలీసులు చూడాలని అన్నారు. కృష్ణ కుటుంబానికి కోటి రూపాయలు, ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని, ఐదెకరాల భూమి కొనుగోలు చేసి ఇవ్వాలి డిమాండ్ చేశారు వివేక్ వెంకటస్వామి.కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని.. రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు అండగా ఉంటానని ... నిందితులకు శిక్ష పడే విధంగా సీఎం తో మాట్లాడుతానని అన్నారు వివేక్ వెంకటస్వామి.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## రెండు విడతల్లో పంచాయతీ ఎన్నికలు..




స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరంగా కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలు కేవలం రెండు విడతల్లోనే నిర్వహించాలని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది.ఒకవేళ ఎలక్షన్స్ మూడు విడతల్లో నిర్వహిస్తే సిబ్బంది కొరత ఉండదని చెబుతుండగా అలా చేస్తే సమయం చాలా వృథా అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో చెప్పినట్లుగా సమాచారం. ఎన్నికల నిర్వహణకు అవసరం అయితే ఇతర శాఖల సిబ్బందిని ఉపయోగించుకోవాలని ఆయన సూచించినట్లుగా తెలుస్తోంది. ఈ పరిణామాలు గమనిస్తే ఎట్టి పరిస్థితుల్లో రెండు విడతల్లోనే పంచాయతీ ఎన్నికలను నిర్వహించబోతున్నట్లుగా స్పష్టం అవుతోంది. మరోవైపు గ్రామాల్లో సర్పంచ్ ఆశావహులు ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదరుచూస్తున్నారు.ఎన్నికల నిర్వహణలో బీసీ రిజర్వేషన్ల అంశం కీలకం కావడంతో ఆ రిజర్వేషన్ల?అంశాన్ని ప్రభుత్వం ఫైనల్ చేయనుంది. ఇప్పటికే అందు కోసం ప్రత్యేకంగా నియమించిన డెడికేటెడ్?కమిషన్ రిపోర్టును వచ్చే నెల 2న ఇవ్వాల్సిందిగా సర్కార్ కమిషన్ సభ్యులను ఆదేశించింది. ఆ నివేదికపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించి కేబినెట్‌కు రికమెండ్ చేయనుంది. అదేవిధంగా ఫిబ్రవరి 5న కేబినెట్ భేటీ నిర్వహించనున్నారు. ఈ భేటీలో బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదికకు ఆమోదం లభించగానే, 7న అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానుంది. సభలో బీసీ రిజర్వేషన్‌లపై చర్చించి రిజర్వేషన్ల పెంపునకు ఆమోదం తెలిపాల్సి ఉంటుంది.

# శివ దీక్ష సేవాసమితి ట్రస్టుకు శాశ్వత విరాళం అందజేత



**వేములవాడ ఫిబ్రవరి 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడలో ప్రతి ఏటా శివ స్వాముల కోసం నిర్వహించే శివదీక్ష సేవా సమితి నిత్యాన్నదాన ట్రస్టుకు వేములవాడ పట్టణానికి చెందిన విశాల్ కుమార్ మరియు వారి కుటుంబ సభ్యుల తరపున శాశ్వత అన్నదానానికై 11,116 రూపాయల విరాళాన్ని శనివారం రోజున ట్రస్టు సభ్యులకు అందజేశారు. స్వామివారి దీక్ష స్వీకరించిన స్వాములకు శివదీక్ష సేవా సమితి దాతల సహకారంతో ఏర్పాటుచేసి అన్నదానానికి విరాళం అందజేయడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. 41 రోజులు ఎంతో నిష్ట నియమాలు కష్టనష్టాలకోర్చి ట్రస్టు సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని, స్వామివారి ఆశీస్సులు అందరిపై ఎల్లవేళలా ఉండి మరింత మంది దాతలు అలాగే స్వామివారి సహకారంతో ట్రస్టు నిరంతరం స్వాముల సేవలో ఉండాలని సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివ దీక్షా సేవా సమితి ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు మచ్చ కిషన్ గురు స్వామి, అధ్యక్షులు చేపూరి రవీందర్ గురు స్వామి, ప్రధాన కార్యదర్శి సామ వీర రమణయ్య గురు స్వామి, ట్రస్ట్ కోశాధికారి రాపెల్లి శ్రీధర్ గురు స్వామి , ఉప్పుల శ్రీనివాస్ గురుస్వామి, కోడం గణేష్ గురు స్వామి సత్రం ఇన్చార్జ్ గుంటి కనకయ్య గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ టీచర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ..




**జమ్మికుంట,ఫిబ్రవరి 01( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట ఎం ఆర్ సి లో తెలంగాణ టీచర్స్ యూనియన్ జమ్మికుంట మరియు ఇల్లందకుంట శాఖల ఆధ్వర్యంలో స్థానిక ఆర్ సి లో నూతన సంవత్సర సంఘ క్యాలెండర్ ను జమ్మికుంట మండల విద్యాధికారి మంతెన హేమలత, ఇల్లందకుంట మండల విద్యాధికారి కే.రాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలంపల్లి ఆదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పెండింగ్ లో ఉన్న డిఏ లను వెంటనే ప్రకటించాలని, పూర్తిస్థాయిలో హెల్త్ కార్డులు అమలయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా 40శాతం ఫిట్మెంట్ తో పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న జిపిఎఫ్ లోన్స్, మెడికల్ బిల్లులు మరియు సరెండర్ బిల్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల శాఖ అధ్యక్షులు దేవోజు నాగరాజు, ప్రధాన కార్యదర్శి తోట వేణు గోపాల్, ఇల్లందకుంట మండల శాఖ అధ్యక్షులు కొర్ర గోపి, మండల శాఖ ప్రధాన కార్యదర్శి సుధాకర్ ,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాళ్ల తిరుపతి, రావుల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పోగుల ఆంజనేయులు, పి.శ్రీనివాస్, రాసపల్లి సరిత,జరీనా అంజుమ్, జిల్లా కార్యదర్శులు జూపాక వీరస్వామి, ఆకుల వేణుగోపాల్, సుమలత, మండల శాఖల బాధ్యులు భూక్య తిరుపతి, మాడిశెట్టి విజయ్ కుమార్, సోమ నగేష్, బండ సారంగం,జయలక్ష్మి, కే. శ్రీనివాస్, హరీష్ కుమార్, వినీత,అనూష,రాణి, అపర్ణ,అనిల్,ఆనందం,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు

**కల్వకుర్తి.ఫిబ్రవరి 1 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి మున్సిపాలిటీ లోగల 7 వ వార్డు లో మన అభిమాన నాయకుడు ఎమ్మెల్యే శ్రీ కాశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైనా సీసీ రోడ్డు పనులను మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఏడవ వార్డులో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులు. ఏడో వార్డులో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ భ్రమరథం పడుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, రావుల శ్రీనివాసులు, జావిద్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

# సందేశాత్మక చిత్రం మహిష సినిమా




**జమ్మికుంట,ఫిబ్రవరి 01( మన వార్త ప్రతినిధి):**
మహిష సినిమా బృందం జమ్మికుంట సినిమా థియేటర్లో సందడి చేశారు. అమ్మాయిల పై ఇటీవల జరుగుతున్న అఘాయిత్యాలను, అమ్మాయిలు వాటిని ఎలా ఎదుర్కోవాలి అనే సందేశంలో నిర్మించిన చిత్రం మహిష సినిమా. ఇందులో హీరోగా భూపాలపల్లి జిల్లా మెట్టుపల్లి గ్రామానికీ నటించిన కపిల్ కుటుంబంతోపాటు సినిమా బృందం జమ్మికుంట పట్టణంలోని హరిహర థియేటర్లో కేక్ కట్ చేసి శనివారం సందడి చేశారు. ఈ సందర్భంగా హీరో మాట్లాడుతూ చిన్ననాటి నుండి సినిమాలంటే ఇష్టమని చెప్పారు. దీనితోపాటు చదువును పూర్తి చేసినట్లు తెలిపారు. తనకు వచ్చిన ఉద్యోగాన్ని వదిలేసి సినిమా రంగంలో అడుగు పెట్టిన నాలుగు సంవత్సరాలు కష్టపడ్డారని చెప్పారు. మహిష సినిమా అమ్మాయిలపై ఇటీవల జరుగుతున్న అఘాయిత్యాలను వాటిని ఎదుర్కొనేలా మంచి సందేశం అందించినట్లు తెలిపారు. ప్రేక్షకులు ఈ సినిమాని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని సినిమా థియేటర్ల నిర్వహకులు రవీందర్, సునీల్, శ్రీనివాస్, చిత్ర%శీ% డైరెక్టర్ ప్రవీణ్,నిర్మత రమణ రెడ్డి,మధుసూదన్ రావు,సంగీత దర్శకుడు వెంకట్,చిత్ర బృందం పాల్గొన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 01 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
ఇల్లంతకుంట మండలంలోని నర్సక్కపేట గ్రామానికి చెందిన తిప్పరవేని శ్రీనివాస్ (45) అనే రైతు అప్పుల బాధలు తాళలేక శనివారం పొలం వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే తిప్పరవేని శ్రీనివాస్ తన కున్న 20 గుంటల భూమితో పాటు మరింత పొలాన్ని కౌలుకు చేసుకుంటున్నాడు. కొన్నేళ్లుగా పంటలు సాగు చేస్తున్నాడు సకాలంలో పంటలు చేతికందకపోవడం దిగుబడి వచ్చినప్పుడు గిట్టుబాటు ధరలు లేక దాదాపు 10 లక్షల రూపాయలు అప్పు చేశాడు. అతను ఉపాధి పనులు ఏమి లేక బ్యాండ్ కొట్టడానికి కూడా వెళ్లేవాడని అప్పులు పెరిగిపోవడంతో అప్పులు ఎలా కట్టాలో తెలియడం లేదని చాలాసార్లు తన భార్య దేవలక్ష్మితో చెప్పుకుంటూ బాధపడేవాడని ఈ అప్పులు తీరకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు తట్టుకోలేక తన వ్యవసాయ భూమి దగ్గర చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు అని తెలిపారు. మృతునికి ఒక కుమారుడు సాగర్ ఒక కూతురు సంధ్య ఉన్నారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం మానవ దృక్పథంతో ఆలోచించి తనకు తన కుటుంబానికి న్యాయం చేయాలని వేడుకుంటుంది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సైశ్రీకాంత్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మృతుడి కొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు.

# రాష్ట్రస్థాయి రబ్బీ పోటీలకు స్ప్రింగ్ ఫీల్డ్ హై స్కూల్ విద్యార్థులు ఎంపిక




**లక్షెట్టిపేట (మన వార్త రిపోర్టర్ మధు చారి)** జనవరి 27 తేదీ సోమవారం రోజున సీసీసీ కార్నల్ కే జి ఎ డిఫెన్స్ అకాడమీ మైధానం లో జరిగిన ఉమ్మడి మంచిర్యాల జిల్లా స్థాయి రబ్బీ పోటీలలో స్ప్రింగ్ ఫీల్డ్ హై స్కూల్ విద్యార్థులు ప్రణయ్-9వ తరగతి,రెహన్-7వ తరగతి,యశ్వంత్-9వ తరగతి హిమాప్రియ-9వ తరగతి,సుహానా-8వ తరగతి,తేజశ్విని-8వ తరగతి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు ఫిబ్రవరి 2,3 తేదీలో మాంచెరియల్ జిల్లా సీసీసీ కార్నల్ కే జి ఏ డిఫెన్స్ అకాడమీ లో జరగబోయో రబ్బి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారాని పాఠశాల కరస్పాండెంట్ అహ్మద్ ఖాన్ తెలియజేసారు. యీ సందర్భంగా విద్యార్థులని మరియు వ్యాయామ ఉపాధ్యాయులు కొట్టె దేవేందర్,అల్లోనే కార్తీక్ ని కరస్పాండంట్ మరియు ఉపాధ్యాయులు అభిందించారు

# బడ్జెట్ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు గుడ్ న్యూస్ లాంటిది పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్



**వేములవాడ ఫిబ్రవరి 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి.. ఆర్థికాభివృద్ధిని పెంచేందుకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, ఈ మేరకు 2025 బడ్జెట్ లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ భారీగా నిధులను కేటాయించారని వేములవాడ బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ శ్రేయస్సు, వలసలను పరిష్కరించడానికి, అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ లో భారీగా నిధులను కేటాయించడం హర్షణీయమన్నారు. వ్యవసాయం, ఎం ఎస్ ఎం ఈ, ఎగుమతులు, పెట్టుబడులతోపాటు, ఆరు రంగాల్లో సమూల మార్పుల కోసం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం మంచి పరిణామన్నారు. వలసలు అరికట్టడంపై అలాగే ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాలకు రుణ సదుపాయాలను కల్పించడం సంతోషకరమన్నారు. ఘనంగా బడ్జెట్లో పేదలు, యువత, రైతులు, మహిళలకు పెద్దపీట వేశారన్నారు. ఆదాయపు పన్ను చెల్లింపుదారుల కు కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు పన్ను సున్నా, వృద్ధులకు వడ్డీపై టీసీఎస్ ఊరట, 36 ఔషధాలకు బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తొలగింపు, కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు లాంటి అనేక అంశాలు ప్రజలందరికీ ఊరట నిచ్చే విషయమన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్



**వేములవాడ ఫిబ్రవరి 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
కేంద్రం ప్రభుత్వం ఈరోజు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టినటువంటి బడ్జెట్ ప్రజల ఆంక్షలకు అనుగుణంగా ఈ బడ్జెట్ ప్రతిబింబిస్తుందన్నారు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సిరిసిల్ల మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా రంజకమైనటువంటి ఈ బడ్జెట్ ద్వారా పేద, మధ్యతరగతి, రైతు, యువత, ఎస్సీ, ఎస్టీ మహిళలకు, విద్యారంగానికి ఐటీ రంగానికి 2027 వరకు ప్రపంచంలోనే భారత్ మూడో స్థానం చేరుకునేలా ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. రైతులకు 5 లక్షల కిసాన్ క్రెడిట్ కార్డు, పీఎం ధన్ ధాన్య పథకం మధ్యతరగతి ఉద్యోగస్తులకు ఊరట లభించింది అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 75 వేల ఎంబిబిఎస్ సీట్లు, ఐఐటి సీట్ల పెంపు, ఇది వికాషిత్ భారత్ లక్ష్యంగా ప్రజా రంజకమైనటువంటి బడ్జెట్ ప్రవేశపెట్టిన బిజెపి ప్రభుత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఫిబ్రవరి 7న జరుగు లక్షల డప్పులు వేల గొంతుల వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ




**-లక్షల డప్పుల మహా ప్రదర్శనతో మాదిగల ఆవేదన ప్రపంచానికి చూపిస్తాం ...**

**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 01(మనవార్త ప్రతినిధి):** మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరుగు లక్షల డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శనతో ఎస్సీల వర్గీకరణ చేయకుండా మాదిగలకు అన్యాయం చేస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వనికి మరియు ప్రపంచానికి మాదిగల ఆవేదన తెలిసేలా చేస్తామని ఎంఎస్పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ అన్నారు. శనివారం రోజు అంబేద్కర్ కూడలిలో ఫిబ్రవరి 7న జరుగు లక్షల డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ఆవిష్కరణ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెస్ పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ హాజరై ఆగస్టు ఒకటిన ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పి ఐదు నెలలు గడుస్తున్నా నిమ్మకు నీరెత్తినట్టు మాలలకు తలొగ్గి వర్గీకరణ చేయకుండా మాదిగలకు అన్యాయం చేస్తున్నాడని దీన్ని వ్యతిరేకిస్తూ ఎస్సీల వర్గీకరణ చేయకుంటే రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వానికి మాదిగల ఆవేదన ఏంటో చూపిస్తామని ఆయన అన్నారు ఫిబ్రవరి 7 లోగా వర్గీకరణ అమలు చేయకుంటే కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాదిగలు మరో పోరాటానికి సిద్ధమవుతారని హెచ్చరించారు వర్గీకరణ అమలు కోసం మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న మాదిగల సాంస్కృతిక ఆయుధమైన డప్పు ప్రదర్శనతో తమ ఆవేదన ఆగ్రహం ఏంటో ప్రభుత్వానికి తెలిసేలా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జాతీయ నేతలు ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ రాష్ట్ర కార్యదర్శి ముక్కెర ముఖేష్ మాదిగకళాకారుల జిల్లా అధ్యక్షులు ఈర్ల సాగర్ మాదిగ ,రామంచ రాజేందర్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిబొడ్డు శాంతి సాగర్ మాదిగ ,జిల్లా కార్యదర్శి ,మంద స్వరాజ్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మరోసారి గుండు సున్నా



**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు....**


**కరీంనగర్ ఫిబ్రవరి 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**కంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్ననే దక్కిందని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ను తన రాజకీయ అవసరాలకే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు విమర్శించారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదని పేర్కొన్నారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు ఉన్న బీహార్ రాష్ట్రానికి బడ్జెట్లో అత్యధిక ప్రాధాన్య మిచ్చిందని పేర్కొన్నారు. ఇలాంటి వైఖరితో వికసిత్ భారత్ సాధ్యమవుతుందా. అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన అంశాలకు కూడా బడ్జెట్లో మొండి చేయి చూపారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం విన్నవించిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోకపోవడం కేంద్ర ప్రభుత్వా ధమన నీతి బయటపడుతుందన్నారు. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశపెట్టడం బాధాకరం అన్నారు. బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా ఈ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? అని నిలదీశారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు,బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించలేకపోయారని ఆరోపించారు. రాష్ట్రానికి ఇండియన్ ఐఐఎం, ట్రిపుల్ ఐటీ, నవోదయ, సైనిక్ స్కూల్స్ ఇవ్వాలని ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నా బడ్జెట్లో వాటి ప్రస్తావనే లేదన్నారు. కరీంనగర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించి ఏ ఒక్క ప్రాజెక్టు సాధించలేకపోయారని విమర్శించారు.. ప్రసాద్ స్కీమ్ లో వేములవాడ పుణ్యక్షేత్రానికి చోటు దక్కకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన అనేక హామీలప కూడా ఏ ఒక్క దానికి చోటు దక్కకపోవడం దారుణమన్నారు. ఇది కేంద్ర మంత్రి సమర్థత అని ఆరోపించారు. త్వరలో ఎన్నికలు జరిగే బిహార్ రాష్ట్రానికి వరాలు ప్రకటించారని, ఎన్నిక లుంటేనే రాష్ట్రాలను పట్టించుకుంటామన్న వైఖరి సరికాదన్నారు. పదేళ్లుగా మోడీ పేద, మధ్యతరగతి ప్రజలను నిర్లక్ష్యం చేశారని రాజేందర్ రావు విమర్శించారు. ప్రజలంతా కేంద్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తున్నారని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్



**వేములవాడ ఫిబ్రవరి 01 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మైలారం రాము సుమారు 10 మందితో పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయంతో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా రాష్ట్రంలోని ప్రజలకు న్యాయం జరగాలన్న కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైతుందని తెలిపారు.. గత కొన్ని సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో ఎంతో క్రియాశీకలంగా పనిచేస్తున్న సరైన గుర్తింపు దక్కలేదని అన్నారు..రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్ వస్త్రాది కృష్ణ, నాయకులు చిలుక రమేష్, గుర్రం తిరుపతి, దూలం భూమేష్, సిరిగిరి శ్రీకాంత్, బాబున్, పోతారం రాజ బోస్, చేరినవారు చింతల తాడే0 దేవయ్య, చింతల తాడే0 శ్రీను, మల్లేశం, మర్రిపల్లి మైసయ్య , పోతారం రమేష్, రాజు తదితరులు ఉన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేతలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 1 (మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లోని సుగుణా గార్డెన్స్ నందు కాంగ్రెస్ నాయకులు వూకంటి గోపాలరావు, లక్ష్మి గార్ల పుత్రిక వివాహ వేడుకకు హాజరైన పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య .పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ,ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు తుంబురు.దయాకర్ రెడ్డి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు నూతన వధూవరులు తన్మయి -సాత్విక్ లను ఆశీర్వదించారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో..



**జమ్మికుంట, ఫిబ్రవరి 01( మన వార్త ప్రతినిధి):**
పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీవో పరిశీలించారు.కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27న జరగనున్న నేపథ్యంలో జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాన్ని హుజూరాబాద్ ఆర్డీవో రమేష్, జమ్మికుంట తహశీల్దార్ కార్యాలయ సిబ్బందితో కలసి పరిశీలించారు.ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్, జమ్మికుంట నాయబ్ తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ శంకర్,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 4న జిల్లా కోర్టు ఆవరణలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం....




**కాన్సర్ వ్యాది ముందస్తు నివారణ , చికిత్స అంశాలపై అవగాహన సదస్సు..**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు ఎయిమ్స్ బీబీనగర్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదిన అంతర్జాతీయ కాన్సర్ దినోత్సవం సందర్భంగా శనివారం రోజు జిల్లా కోర్టు ఆవరణలో కాన్సర్ వ్యాది ముందస్తుగా గుర్తింపు , నివారణ మరియు చికిత్స అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అవగాహన కార్యక్రమంలో డా. కృష్ణ రమావత్ , అసోసియేట్ ప్రొఫెసర్ డా. వినోదిని , డా. మానిష్ లు కాన్సర్ వ్యాదిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని , సంబంధిత స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకొని వ్యాది లక్షణాలు ఏమైనా గుర్తిస్తే సత్వర వైద్య చికిత్స చేయించుకోవాలని , అశ్రద్ద అనేక నష్టలకు దారితీస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పని చేసే చోట మహిళల ఉద్యోగులు , ఇతర సిబ్బంది వారిపై లైంగిక వేధింపుల చట్టం , శిక్షలు అంశాలపై అవగాహన కల్పించారు. కోర్టుకు దివ్యంగులు , వృద్దులు ఎంతో మంది వస్తుంటారని వీరికి వెసులుబాటుగా ఉండేందుకు భువనగిరి న్యాయవాది , పూర్వ రోటరీ క్లబ్ అధ్యక్షులు పి. లింగారెడ్డి రెండు వీల్ చైర్లను డొనేట్ చేసారని తెలిపి వారి ధాత్రుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉషశ్రీ , అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్యాంసుందర్ , అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. కవిత , భువనగిరి న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు బి. హరినాథ్ , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్. జైపాల్ , డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. శంకర్ , న్యాయ వాదులు , ప్యానల్ లాయర్లు , పారా లీగల్ వాలంటీర్లు , భువనగిరి జిల్లా కోర్టు ఎ. ఒ రాంకోటి , అదనపు జిల్లా కోర్టు ఎ. ఒ రాఘవ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






**-ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ...**
**-ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీ ఈఓ...**

**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 01(మనవార్త ప్రతినిధి):**శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ పి.ప్రావీణ్య ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,ఉమ్మడి కరీంనగర్,నిజామాబాద్ మెదక్,ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ , జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 24 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టం గా అమలు చేస్తున్నామని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డీవోలు రమేష్ రాథోడ్ మరియు కే నారాయణ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలి




**-రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం: కొండా దేవయ్య...**
**-బీసీ సాధికారత సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పోలాన నరేందర్ డిమాండ్...**

**వేములవాడ ఫిబ్రవరి 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణంలోని బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన కార్యాలయంలో జరిగిన సమావేశంలో కొండ దేవయ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం మాట్లాడుతూ, జూనియర్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలో, పీజీ కళాశాలల్లో చదువుతున్న బడుగు బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులకు సంబంధించిన స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు సుమారు 4,600 కోట్ల రూపాయలు చెల్లింపులో జాప్యం జరుగు చున్నందున, విద్యార్థులు వారితో పాటుగా వారి తల్లి తండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున,త్వరగా నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ను కోరారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతున్నందున ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు, విద్యార్థులు రోడ్డు ఎక్కి నిరసనలు తెలుపు తుండడం చాల బాధాకరమని,బకాయిల చెల్లింపులో మరింత జాప్యం జరిగితే కళాశాల యాజమాన్యాలు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతునందున వెంటనే బీసీ విద్యార్థుల స్కాలర్ షిప్ లు, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కొండ దేవయ్య కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇటీవల చేపట్టిన ఇంటింటా సమగ్ర కుటుంబ కులగనణ సర్వేలో ఆర్థిక, సామాజిక, విద్య, ఉపాధి, రాజకీయ పరిస్థితితో పాటుగా ,కులాల సేకరణ జరిపి సుమారు రెండు నెలలు కావస్తున్నదని , ఆ సర్వే ఫలితాలను అధికారికంగా త్వరగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వంను బీసీ సాధికారిత సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ కోరారు. సమగ్ర కుటుంబ సర్వేలో తేలిన బీసీ కులగణన ప్రకారంగా, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని , సమగ్ర కుటుంబ సర్వే సందర్భంగా డోర్ లాక్ ఉన్న కుటుంబాలకు,అందుబాటులో లేని కుటుంబాల వివరాలను మళ్లీ సేకరించుటకు ప్రత్యేక సర్వేను నిర్వహించాలని ప్రభుత్వాన్ని నరేందర్ కోరారు. కేంద్ర ప్రభుత్వము చేపట్టనున్న జనగణన సర్వేలో, కులగణన సర్వే చేపట్టాలని , బీసీ జనాభా ప్రాతిపదికపై చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించుటకు, ప్రస్తుతమున్న బీసీ రిజర్వేషన్లు పెంచుటకు పార్లమెంటులో ఆమోదం తెలిపి ,చట్టం చెయ్యాలని కేంద్ర ప్రభుత్వాన్ని నరేందర్ కోరారు.సమావేశంలో పాల్గొన్న బీసీ సాధికారిత సంఘం నేతలు.. తూపుకారి సత్తయ్య పట్టణ అధ్యక్షులు ఇల్లందుల వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి గోగికారీ సత్యం జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్. రామస్వామి గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు. ఉయ్యాల భూమయ్య జిల్లా కార్యదర్శి చేను హేళపతి పట్టణ ఉపాధ్యక్షులు గంగ శ్రీకాంత్ పట్టణ యువత అధ్యక్షులు ముద్రకోల శ్రీకాంత్ పట్టణ కార్యదర్శి అన్నారపు ఇస్తారి జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వెల్ఫేర్ గురుకుల ఎం. జె.పి. మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలను కడ్తాల్ లో ప్రారంభించండి అంటూ విద్యా కమిషన్ కు వినతి



**కడ్తాల్.ఫిబ్రవరి 1. మన వార్త ప్రతినిధి.**
స్థానికంగా ఉంటూ ప్రతి నిత్యం ప్రజల మధ్యలో ప్రజల కోసం ఎర్రోళ్ల రాఘవేందర్ రాష్ట రాజధాని హైద్రాబాద్ లో విద్యా కమిషన్ కార్యాలయంలో విద్యా కమిషన్ సభ్యులు ప్రొపెసర్ సి.ఎల్. విశ్వేశ్వరయ్య మరియు చారగొండ వెంకటేష్ ను కలిసి కడ్తాల్ మండలము 2019 సంవత్సరానికి సంబంధించిన బీసీ వెల్ఫేర్ గురుకుల ఎం.జె. పి.మహాత్మా జ్యోతిభా పూలే పాఠశాల భవనం లేక ఇబ్రహీంపట్నం నియోజక వర్గం యాచారంలో ఏర్పాటు చేసి అక్కడే కొన్ని సంవత్సరాలుగానడుపబడుచున్నది అయితే ఆ పాఠశాలని కడ్తాల్ మండలంలో స్థానికంగా ప్రారంభించాలని తద్వారా కడ్తాల్ మండలానికి చెందిన బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్య అందుతుంది తల్లిదండ్రులకు రవాణా ఖర్చులు, అలాగే ఇబ్బందులు తగ్గుతాయనీ, కడ్తాల పట్టణ నిరుద్యోగులకు ఉపాధిఅవకాశంకలుగుతుందని కడ్తాల్ పట్టణం అభివృద్ధి పదంలో ఉంటుంది అని తెలియజేసి వినతి పత్రం అందజేసిన తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులుతెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ సంబంచిన విషయంలో విద్యా కమిషన్ సభ్యులు సానుకూలంగా స్పందించి త్వరలో పాఠశాలను కడ్తాల్ లో ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ మహాసభ వ్యవస్థాపకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్. భద్రమోని నరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పునరావాస పథకం గడువు పొడగింపు...

**-జిల్లా సంక్షేమ మహిళా వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ అధికారి నరసింహారావు..**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**
రాష్ట్ర వికలాంగుల , వయోవృద్ధుల సంక్షేమ శాఖ తెలంగాణ హైదరాబాద్ వారు ప్రభుత్వం అనుమతితో దివ్యాంగులు వారి జీవితాలను స్థిరపడుటకుగాను ఆర్థిక సహాయం చేయుటకు నిర్ణయించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా భువనగిరి జిల్లాకు చెందిన 17 మండలాలు మరియు 6 మున్సిపాలిటీలకు గాను 100 శాతం రాయితీతో రూపాయలు 50,000 చొప్పున మంజూరు చేయడం జరిగింది. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదిని 02.02.2025.నుండి 12.02.2025 వరకు పొడిగించబడింది. కావున యాదాద్రి భువనగిరి జిల్లాలోని అందరూ దివ్యాంగులకు తెలియజేయునది ఏమనగా జిల్లాలోని 21 నుండి 55 సంవత్సరాల వయసు కలిగిన 40 శాతం పైన వైకల్యం కలిగిన దివ్యాంగులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని.12.02.2025 వరకు ఆన్లైన్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోగలరని జిల్లా సంక్షేమ అధికారి మహిళా వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి నరసింహారావు కోరారు.

## ఈ నెల 3వ తేదీన నిర్వహించే ప్రజావాణి రద్దు...



**-జిల్లా కలెక్టర్ హనుమంతరావు నీడోక ప్రకటనలో వెల్లడి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

వరంగల్ , ఖమ్మం , నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఈ నెల 3వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని ఫిర్యాదులు ఇచ్చేందుకు రావద్దని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.

## కేంద్ర బడ్జెట్ పై స్పందించిన ఎంపీ మద్దిరాజు రవిచంద్ర



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 1 ( మన వార్తా ప్రతినిధి)**

పార్లమెంట్ లో వరుసగా 8వ సారి జాతీయ బడ్జెట్ (కేంద్ర బడ్జెట్)ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ కు హృదయపూర్వక అభినందనలు. ఈ ఆర్థిక (2025-26) సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం 50 లక్షల 65వేల కోట్ల రూపాయల భారీ బడ్జెట్ ను ప్రవేశపెట్టినా ఇందులో తెలంగాణకు ఒక పైసా కూడా ప్రత్యేకంగా కేటాయించకపోవడం తీవ్ర అన్యాయం. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల్ని మరోసారి తీవ్ర నిరాశపర్చింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీహార్, ఢిల్లీ రాష్ట్రాలకు వరాల జల్లు కురిపించారు. బీహార్ రాష్ట్రంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఏర్పాటును ప్రకటించి, తెలంగాణలోని మామూనూర్ పునరుద్ధరణ, కొత్తగూడెం, ఆదిలాబాద్ లలో విమానాశ్రయాలను గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడం తీవ్ర అభ్యంతరకరం. వీటి విషయమై పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడును స్వయంగా కలిసి వినతిపత్రమిచ్చి కోరడం జరిగింది. అయినా కూడా ఈ విమానాశ్రయాల ఏర్పాటు గురించి బడ్జెట్ లో ప్రస్తావించకపోవడం అన్యాయం. పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్ట్ కు జాతీయ హెూదానిచ్చి నిధులు కేటాయించాలనే తెలంగాణ ప్రజల న్యాయమైన డిమాండ్ ను పెడచెవిన పెట్టడం శోచనీయం. బీఆర్ఎస్ కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తున్న బయ్యారం ఉక్కు కర్మాగారం, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ (ఐ ఐ ఎం), మరికొన్ని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐ ఐ ఐ టి)లు, సైనిక్ స్కూల్స్, కొత్తగా ఏర్పడిన జిల్లాలలో నవోదయ పాఠశాలల ఏర్పాటు ప్రస్తావనే లేకపోవడం శోచనీయం. ఈ బడ్జెట్ లో రూ. 12లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపునిచ్చి మధ్య తరగతి ప్రజలకు ఊరట కల్పించడం సంతోషకరం. నిర్మలమ్మకు తెలంగాణతో సత్సంబంధాలు ఉండి కూడా బడ్జెట్ లో ఈ విధంగా వివక్ష చూపడం తీవ్ర విచారకరం.

## ఉచిత పశు వైద్య శిబిరం....



**గంభీరావుపేట, ఫిబ్రవరి 1 మన వార్త ప్రతినిధి**

కరీంనగర్ పశు గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారము గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో ఉచిత పశు వైద్య గర్భకోశ వ్యాధి శిబిరాన్ని నిర్వహించారు. దూడలలోని నట్టల నివారణకు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. అదేవిధంగా ఎక్కువ పాలు ఇచ్చే గేదె యజమానులైన అంజిరెడ్డి కోటరీ బాబులను గుర్తించి వారిని సన్మానించారు. వారికి పాలక్యాన్లు అందజేశారు. కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ రాంబాబు, సభ్యులు తిరుపతిరెడ్డి, చిన్నబి, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు..



**గంభీరావుపేట, ఫిబ్రవరి 1 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రం లోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో శనివారం శ్రీ మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జయంతి పురస్కరించుకుని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, అర్చన, పుష్పాలంకరణ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు యెల్లె బాలకృష్ణ, యెల్లె దేవేందర్, శ్రీగాధ గణేష్, యెల్లె దేవేందర్, ఇప్పకాయల దేవయ్య, దేవసాని రమేష్, తుమ్మ రామచంద్రం, అన్నం నరేష్, గంగుల సత్యనారాయణ, యెల్లె గోపి, యెల్లె బంటి, ఇప్పకాయల దేవేందర్ తో పాటు పలువురు సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి బిఆర్ఎస్ కుట్ర....




**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

పది మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రహస్యంగా సమావేశమైనారని పింక్ మీడియా దుష్ప్రచారం చేస్తున్నదని , దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య వెల్లడించారు. శనివారం పింక్ మీడియా దుష్ప్రచారాన్ని ఖండిస్తూ వీడియో విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పది మంది ఎమ్మెల్యేలు రహస్యంగా సమావేశం అయ్యారని ఆ సమావేశానికి తాను కూడా వెళ్లినట్లు బిఆర్ఎస్ అనుకూల మీడియా తోపాటు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం రోజు తాను నియోజక వర్గంలోనే పర్యటించానని , సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త వివాహానికి కూడా హాజరయ్యానని చెప్పారు. రహస్య సమావేశం అనేది బిఆర్ఎస్ సృష్టించిన కల్పితమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన అందిస్తూ ప్రతి రోజు ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటున్నారని ముఖ్యమంత్రి సహకారంతో ఆలేరును ఎన్నడు లేని విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని వివరించారు. ఆలేరు నియోజకవర్గంలో తాను చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నాయకులు బీసీ సామాజిక వర్గానికి చెందిన తనపై పింక్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని విప్ మండిపడ్డారు. బీసీ బిడ్డ రాజకీయంగా ఎదగడం బిఆర్ఎస్ దొరలకు మింగుడు పడటం లేదని అందుకే తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని వివరించారు. ఆలేరు అభివృద్ధి కావడం బిఆర్ఎస్ కు ఇష్టం లేనట్టు గా ఉందని ఈ దుష్ప్రచారం బట్టి అర్థమవుతుందన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి బిఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసినా , ఎంత దుష్ప్రచారం చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కర్ర కాల్చి వాతపెట్టిన బీఆర్ఎస్ నాయకులకు బుద్ధి రాలేదని విప్ బీర్ల ఆయిలయ్య విమర్శించారు.

## శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు....






**-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి...**
**-ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం రోజు హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ హనుమంత రావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ , మెదక్ , ఆదిలాబాద్ పట్టభద్రులు , టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ , ఖమ్మం , వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని , 24 గంటలు , 48 గంటలు , 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హెూర్డింగులు , గోడ రాతలు , జెండాలు , ప్రకటనలు తొలగించాలని , ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని , ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి , 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు , ఎంసిసి బృందాలు , ఫ్లైయింగ్ స్క్వాడ్ , వీ.ఎస్.టి ,వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని , దీనికి అను గుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులకు జిల్లాలో మొత్తం 17 మండలాలకు 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎలక్షన్స్ సెల్ సూపర్నెంట్ శ్రీనివాసరెడ్డి , జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 1 నుండి 31 డిసెంబర్ 2024లో జరిగిన చైల్డ్ డెత్ రివ్యూ సమీక్షా సమావేశం




**-జన్మనిచ్చిన ఏ తల్లి చనిపోకూడదు..**
**-జన్మించిన ఏ శిశువు మరణించకూడదు..**
**-పిల్లల మరణాల పై ప్రజలలో అవగాహన కల్పించాలి.**
**-యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో శనివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ , మెజిస్ట్రేట్ , జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డా. యం. మనోహర్ సమక్షంలో 01.01.2024 నుండి 31 డిసెంబర్ 2024 వరకు జరిగిన చైల్డ్ డెత్ రివ్యూ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో 0 నుంచి 05 సంవత్సరాలలో జరిగినటువంటి మరణాలపై సమీక్షించుకోవడం జరిగింది. ముఖ్యంగా చిన్నపిల్లలలో వచ్చు నిమోనియా , తక్కువ బరువుతో పుట్టుట , ఉమ్మనీరు పోవుట , పుట్టగానే శ్వాస ఆడక పోవడం , శరీరం ఉష్ణోగ్రతల సక్రమంగా ఉ ండకపోవడం , పోషకాహారం లోపం మరియు ఇతర కారణాల వల్ల చనిపోయి నటువంటి కారణముల పై సమీక్షించుకోవడం జరిగింది. ఇటి సమావేశం నందు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పిల్లల మరణాల పై ప్రజలలో అవగాహన కల్పించాలని గర్భిణీలకు న్యూట్రిషన్ పై మంచి అవగాహన కల్పించాలని ఇమ్యునైజేషన్ పై అవగాహన కల్పించాలని , గర్భిణీ సమయంలో వచ్చు అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలని తెలియజేశారు. అంగన్ వాడి కేంద్రాల్లో ఇచ్చు పోషక ఆహారంపై దాని యొక్క విశిష్టత గురించి గర్భిణీ స్త్రీలకు , పాలు ఇచ్చి తల్లులకు తెలియజేయాలని తెలిపారు. గ్రామాలలో ఆరోగ్య మహిళా కార్యకర్త , ఆశా వర్కర్లు , అంగన్వాడి కార్యకర్తలు , ఆశా వర్కర్లు కోఆర్డినేషన్ చేసుకోని అవగాహన కల్పించి “జన్మనిచ్చిన ఏ తల్లి చనిపోకూడదు , జన్మించిన ఏ శిశువు మరణించకూడదు” అనే నినాదంతో ఆరోగ్య సేవలు అందించాలని సూచించారు. “ప్రైవేట్ హాస్పిటల్ వద్దు , ప్రభుత్వ ఆసుపత్రి ముద్దు” అనే విధంగా ప్రతీ గర్భిణిని ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం ఐయ్యేల ప్రోత్సహించాలని తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ చిన్న నాయక్ , గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డా. రాజారావు , డా. మాలతి స్త్రీ వైద్య నిపునులు , డా. కవిత పిల్లల వైద్య నిపునులు , డా. పాండు మత్తు వైద్య నిపునులు , డాక్టర్ డీఎంహెచ్ఓలు డా.శిల్పిని , డా. యశోద , ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. సాయి శోభ , డా. రామకృష్ణ , డా. సుమన్ కళ్యాణ్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యలు , మహిళా ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొనడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం. మనోహర్ తెలిపారు.

## శోభాయమానంగా శ్రీనివాసుడికి వసంతోత్సవం....



**-అంగరంగ వైభవంగా వేంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణోత్సవం...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా శనివారం రోజు ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మేళ తాళా మృదంగ మంగళ ధ్వనుల నడుమ సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ స్వామి వారి దివ్య క్షేత్రంలో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతాలు , పసుపు , సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులను సమర్పించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహెూత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 6000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ స్వామివారికి మంగళహారతులను ఆలయ అర్చకులు సమర్పించగా భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. నేడు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణ తెలియజేశారు.

## సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన

**గంభీరావుపేట, ఫిబ్రవరి 1 మన వార్త ప్రతినిధి**సైబర్ క్రైమ్ పై షీ టీం సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ అధ్యక్షతన సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీ టీం మరియు సైబర్ క్రైమ్ సిబ్బంది సాయి కిరణ్, శిరీష లు మాట్లాడుతూ సమాజంలోని భారతీయ యువత ఏ రకంగా సైబర్ క్రైమ్ కి గురవుతున్నారో దాని బారి నుండి ఎలా తప్పించుకోవాలో క్షుణ్ణంగా వివరించారు. ఎవరైనా సైబర్ ఫ్రాడు కి గురైనట్లయితే కేవలం గంటలోపే 1930 కి కాల్ చేసినట్లయితే నష్టం జరగకుండా జరిగిన నష్టాన్ని తిరిగి రికవరీ చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. విద్యార్థులు ఆన్లైన్ బెట్టింగులు, ఆన్లైన్ గేమ్ లకు పాల్పడి మోసపోవద్దని కోరారు. మహిళలు సోషల్ మీడియాలో తమ కుటుంబ సభ్యులకు సంబంధించిన ఫోటోలు షేర్ చేయకూడదని, అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్ వస్తే వారితో మాట్లాడకూడదని ఎవరితో ఏమైనా సమస్యలు ఉన్న పక్షంలో తమకు తెలియజేస్తే వారి పేరును గోప్యంగా ఉంచి వారి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అత్యవసర పరిస్థితులలో సమస్య ఎదురైతే షీ టీం నెంబర్8712656425 కు కాల్ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు వాణి, ధర్మపురి, ఆంజనేయులు, శ్రవణ్, ఆదివిష్ణు, బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, సుచరణ్, జగన్నాథం, మహేష్, శైలజా దీపికా, భార్గవి లతోపాటు తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవం



**హసన్ పర్తి ఫిబ్రవరి 01 (మనవార్త ప్రతినిధి):** హసన్‌పర్తి 66వ డివిజన్ కేంద్రం శ్రీ భక్త మార్కండేయ స్వామి శివాలయంలో మార్కండేయస్వామి జయంతి సందర్భంగా భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66 డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు వారితో మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి,భాజపా రైల్వే బోర్డు మెంబర్ మేకల హరిశంకర్,భాజపా నాయకులు పెద్దమ్మ శ్రీనివాస్, తదితరులు పద్మశాలి సేవా సంఘం శివ భక్తులతో కలిసి ఉత్సవంలో పాల్గొన్నారు.

## డప్పులుమహా ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ



**గంభీరావుపేట ఫిబ్రవరి 1 మనవార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలో ఈరోజు ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు బర్కుటం తిరుపతి ఆధ్వర్యంలో వేయి గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల నాయకులూ జోగు జగన్ పర్శరాములు మహేష్ గొల్లపెల్లి తిరుపతి సందీప్ సురేష్ కిరణ్ స్వామి ప్రవీణ్ సుధాకర్ చింటూ మహేష్ శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు.

## మార్చి కల్లా అందరికీ ఇంటి నివేషణ స్థల పట్టాలు మంజూరు చేస్తాం




**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెల్లడి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఈనెల 5 వ తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అర్హులైన 4000 మందికి ఇంటి నివేషణ స్థలాలు భువనగిరి పట్టణ మరియు మండలంలో ఇవ్వాలని పట్టణ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం క్యాంపు కార్యాలయం ముందు నిరసన ధర్నా నిర్వహించాలన్న నేపథ్యంలో ఎమ్మెల్యే స్పందించి సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములుతో చరవాణిలో మాట్లాడిన తదుపరి డిమాండ్లు పరిష్కారం చేసే వైపు పార్టీ కార్యాలయానికి రావాలని ఆహ్వానించడం జరిగింది. పార్టీ కార్యాలయంలోనే చర్చించి పరిష్కరించే వైపు ప్రయాణం చేయాలని శనివారం రోజు సిపిఐ పార్టీ కార్యాలయానికి మధ్యాహ్నం 12-30 నిమిషాలకు ఎమ్మెల్యే పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.అక్కడ స్థానిక ఎమ్మెల్యేను అభినందిస్తూ సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ముఖ్యఅతిథిగా పాల్గొనగా కామ్రేడ్ చింతల పెంటయ్య గారి అధ్యక్షతన సమావేశం ప్రారంభించడం జరిగింది.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ సమావేశాన్ని ప్రారంభిస్తూ భువనగిరి పట్టణ , మండలంలో ఉన్న 4000 మంది అర్హులైన వారు ఉన్నారని హన్మాపురం , హుస్నేనాబాద్ , మాసుకుంట చుట్టూ ప్రభుత్వ భూములు సరిపడా ఉన్నాయని , ఎలాంటి అభ్యంతరాలు లేవని గత సంవత్సరం నుండి ఆందోళన నిర్వహిస్తున్న స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ భువనగిరిలోని 35 వార్డులలో అభివృద్ధి కోసం సరిపడా నిధులు తీసుకురావాలని పట్టణంలో టౌన్ హాలు నిర్మాణం చేయించాలని , ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు రావి నారాయణరెడ్డి విగ్రహానికి స్థలం కేటాయించి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.చర్చించిన పిదప స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకులతో చర్చించిన తదుపరి ప్రసంగించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ ప్రముఖ పాత్ర వహించి నిజాం ప్రభుత్వాన్ని కూలదోసిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రాష్ట్రంలో పూర్తి సహకారం అందజేసిందని , ఆ కారణంగానే అధికారంలోకి వచ్చినామన్నారు. 4000 మందికి మార్చిలో ఇంటి నివేషణ స్థలాలు ఇప్పించే దానికోసం తప్పక కృషి చేస్తానని హాజరైన లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధికి సహకరించాలి



**-బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజు...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 01( మన వార్త ప్రతినిధి):** బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే,కాంగ్రెస్ ఇన్చార్జి మధ్య ఆధిపత్య పోరుతో నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని జమ్మికుంట పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షులు కొలకాని రాజు ఆరోపించారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ మధ్య అధిపత్య పోరులో హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, వారి సమస్యల్ని ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాని గందరగోళ పరిస్థితి నియోజకవర్గ మొత్తం నెలకొందని ఆరోపించారు. దానికి నిదర్శనం హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జమ్మికుంట ఎంపీడీఓ కార్యాలయంలో గతనెల 24 శుక్రవారంన కళ్యాణ లక్ష్మి చెక్కులు 86 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వాటిలో 30 చెక్కులు 24 తేదితో వున్న చెక్కులు ఇవ్వడం వలన కేవలం స్టేట్ బ్యాంక్ లో ఖాతా ఉన్న తొమ్మిదిమంది లబ్ధిదారులకు మాత్రమే చెల్లుబాటు అయ్యాయని, మిగతా 21 మంది లబ్ధిదారులకు వివిధ బ్యాంకుల్లో ఖాతా కల్గి ఉండటం వలన వారికి చెక్కులు చెల్లుబాటు కాలేదని, వాటిని మళ్ళీ రెవెన్యూ అధికారులు రెవెన్యూ డివిజన్ అధికారికి వాపస్ పంపినట్లు ఆరోపించారు, చెక్కులపై మూడు నెలల గడువు ఉన్న వాటిని మూడు నెలలుగా లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు నిర్లక్ష్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధికి సహకరించాలని కోరారు.కేవలం రాజకీయాలు ఎన్నికల టైం లో చేయాలని గెలిచిన తర్వాత నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేసే వారధి గా ఎమ్మెల్యే ఉండాలని సూచించారు. ఇప్పటివరకు నియోజకవర్గ పరిధిలో ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించలేదని, అభివృద్ధి పనులు చేయలేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బచ్చు శివకుమార్, కైలాసకోటి గణేష్, రాజేష్ ఠాకూర్, గరేపల్లి నిరూపరాణి,ఇటుకల స్వరూప, బూరుగుపల్లి రాము, ఠాకూర్ రాకేష్ , ఉడుగుల మహేందర్, కొమ్ము అశోక్, శ్రీవర్తి ప్రవీణ్, జొర్క శ్రీనివాస్, బల్సుకురి రాజేష్, బొజ్జ శరత్ , పసునూటి శివ నాగరాజు, కొండపర్తి ప్రవీణ్, దేవులపల్లి నవీన్ ,కోడూరి శ్రీకాంత్,రోషన్ , సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 10వేల ఆర్థిక సాయం అందజేత



**-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**-సంపాదించే పెద్దదిక్కును కోల్పోవడంతో దిక్కుతోచని స్థితిలో భార్య, పిల్లలులి**

**-మానవతా దృక్పథంతో మీకు తోచిన సాయం అందించండి అని బాధితుని భార్య నాగలక్ష్మి...**

**వేములవాడ ఫిబ్రవరి 01 ( మనవార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

భీమారం మండలం లోని పసునూరు తండా నిరుపేద కుటుంబానికి చెందిన బాదావత్ రాజు, ఇతనికి భార్య, 2సంవత్స రాల కొడుకు ఉన్నాడు. గత కొంత కాలంగా పొట్టకూటి కోసం లేబర్ పని నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లి వస్తుంటాడు. మళ్ళీ త్వరలోనే గల్ఫ్ వెళ్లనున్న దృశ్య బాల్య మిత్రులను కలవడానికి మిత్రుని ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో విధి వక్రించి మేడిపెల్లి మండలం కొండాపూర్ వద్ద టిప్పర్ లారీ ఢీ కొనడంతో వెంటనే 108వాహనంలో జగిత్యాల ప్రభుత్వ హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య నాగలక్ష్మి రోదిస్తూ మాకు పెద్దదిక్కు కోల్పోయాము. మానవతా దృక్పథంతో చిన్నబాబు భవిష్యత్తు గురించి మీకు తోచినసాయం చేయండి అని కోరడంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ మరియూ ఇతర వాట్సాప్ గ్రూపులలో పోస్ట్ చేయడంతో దాతలు స్పందించి 10వేల రూపాయలు విరాళాల రూపంలో అందించడంతో శనివారం రోజున పసునూరు వెళ్లి భాదితుని భార్య నాగలక్ష్మికి అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు తోట రాజు, పొలాస రాజేందర్, వి.బుచ్యనాయక్, బాదావత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు స్వచ్ఛమైనత్రాగునీరు అందించండి...



**కల్వకుర్తి.ఫిబ్రవరి 1 మనవార్త ప్రతినిధి**

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.కల్వకుర్తి పట్టణం సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి బస్టాండ్ నిసందర్శించినఐక్యత ఫౌండేషన్ చైర్మన్%ఽ%టి ఏ ఎస్ కే -సి.ఓ. ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.బస్టాండ్ అవరణలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించి,నిర్వహణ లోపం,అపరిశుభ్రంగా ఉండడం గమనించి.సరైన నిర్వహణతో పాటు పరిశుభ్రంగా ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా త్రాగునీరు అందించవల్సింగా నిర్వహణ సిబ్బందికి సూచించడం జరిగింది.అలాగే బస్టాండ్ అవణరణలో ప్రయాణికులు తెలియజేసినసమస్యలను,సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేల ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈకార్యక్రమంలోస్థానిక నాయకులతో పాటు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాజా,మాజీ మున్సిపల్ చైర్మన్ కు ఘన సన్మానం..



**జమ్మికుంట, ఫిబ్రవరి 01( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మున్సిపల్ తాజా, మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు ఐదు సంవత్సరాల పదవీకాలం ఇటీవల ముగిసినందున అతనిని బిఆర్ఎస్ పార్టీ అర్బన్ ప్రెసిడెంట్ టంగుటూరి రాజకుమార్ ఆధ్వర్యంలోహా బిఆర్ఎస్ పార్టీ 30 వార్డుల అధ్యక్షులు అతని స్వగృహంలో శనివారం రోజున పూలదండలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అర్బన్ ప్రెసిడెంట్ టంగుటూరి రాజ్ కుమార్ తో పాటు వార్డు అధ్యక్షులు ఎల్కపెల్లి రాజేష్, కాటిపల్లి మధుసూదన్ రెడ్డి, బిట్ల శ్రీనివాస్, ఎండి ఖదీర్ ,మాణిక్యం, సాయి, బుర్ర సంపత్, రామస్వామి, జమీర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, అయిబు ఫస్యుద్దీన్, ముద్రగడ నవీన్ కుమార్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాగపురి శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్, తిరుపతి, పంజాల వీరస్వామి, దీటి భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ మాజీఎమ్మెల్యే నర్సారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత



**గజ్వేల్ ఫిబ్రవరి 01(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో శనివారం కాచారం రేణుక ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికలు అందజేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అనగా 23 - 02 - 2025 రోజున నిర్వహించే వార్షికోత్సవ వేడుకలకు రావాల్సిందిగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని వారు సంతోషం వ్యక్తం చేస్తూ తప్పకుండా రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటానని హామీ ఇచ్చారని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు సమీర్, సొక్కం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక..



**జమ్మికుంట, ఫిబ్రవరి 01( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట లోకల్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మారపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా జక్కే సుమన్ (సాయి), శనిగరపు దేవేందర్, సెక్రటరీగా దండ వేన మధు, జాయింట్ సెక్రటరీగా జీడి కుమార్, లను ఎన్నుకున్నట్టు జమ్మికుంట లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు మారేపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## దళిత బంధు నిధులు రాకుండా ఆపింది కౌశిక్ రెడ్డి..




**-మాట ఇచ్చాం,నెరవేర్చుకున్నం...**

**-కాంగ్రెస్ ప్రభుత్వంలోనే దళితులకు న్యాయం...**

**-వొడితల ప్రణవ్ ...**

**హుజూరాబాద్, ఫిబ్రవరి 01( మన వార్త ప్రతినిధి):**

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని,దళిత బంధు నిధుల విడుదల ద్వారా మరోసారి అది రుజువైందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండేళ్లు ఎమ్మెల్సీగా,ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి దళిత బంధు నిధులు విడుదల చేయడానికి ఎందుకు ప్రయత్నించలేదని ప్రశ్నించారు.దళితుల భావోద్వేగాలను రెచ్చగొట్టి దళితులతో దళిత బంధు రాజకీయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినట్టు దళిత బంధు నిధుల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా లబ్ధిదారులకే నిధులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కేసీఆర్,కేటీఆర్ కు దగ్గర అని చెప్పుకొని సోషల్ మీడియాలో రీల్స్ చేసుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో లేదని,ప్రభుత్వ పథకాలపై కౌశిక్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.మార్చ్ 31 వరకు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందిస్తామని తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల పట్ల కౌశిక్ రెడ్డి ఓర్వలేకపోతున్నాడని,తెలంగాణ భవన్లో ప్రెస్ మీట్ లు పెట్టడం కాదని ప్రజల వద్దకు వెళ్తే వారే కౌశిక్ రెడ్డి కి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ తెలిపారు.తమ సమస్యల పరిష్కారానికి పలువురు జర్నలిస్టులు ప్రణవ్ నివాసంలో కలవగా వారు తెలిపిన ప్రతి సమస్యను తెలుసుకున్న ప్రణవ్ వారి సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు.ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పరిష్కారం అయ్యే విధంగా నావంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.